# ఆదికాండము 49వ అధ్యాయము

## ఇశ్రాయేలు పన్నెండు గోత్రముల వారి తండ్రి వారిని దీవించుచు

యాకోబు తన కుమారులను పిలిపించి యిట్లనెను- మీరు కూడిరండి, అంత్యదినములలో మీకు సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేసెదను. 2యాకోబు కుమారులారా, కూడివచ్చి ఆలకించుడి మీ తండ్రియైన ఇశ్రాయేలు మాట వినుడి .

## రూబేనూ షిమ్యోను లేవిలతో

3రూబేనూ,నీవునాపెద్దకుమారుడవునా శక్తియు నా బలముయొక్క ప్రథమ ఫలమును ఔన్నత్యాతిశయమును బలాతిశయమును నీవే. 4నీళ్లవలె చంచలుడవై నీవు అతిశయము పొందవు నీ తండ్రి మంచముమీది కెక్కితివిదానిని అపవిత్రము చేసితివి అతడు నా మంచ ముమీది కెక్కెను. 5షిమ్యోను లేవి అనువారు సహోదరులు వారి ఖడ్గములు బలాత్కారపు ఆయుధములు 6నా ప్రాణమా, వారి ఆలోచనలో చేరవద్దు నా ఘనమా, వారి సంఘముతో కలిసికొనవద్దు వారు, కోపమువచ్చి మనుష్యులను చంపిరి తమ స్వేచ్ఛచేత ఎద్దుల గుదికాలి నరములను తెగగొట్టిరి 7వారికోపము వేండ్రమైనది వారి ఉగ్రతయు కఠినమైనది అవి శపింపబడును యాకోబులో వారిని విభజించెదను ఇశ్రాయేలులో వారిని చెదరగొట్టెదను.

**Chapter 49 :*Jacob calls his sons to bless them*.** 49:1 And Jacob called unto his sons, and said, Gather yourselves together, that I may tell you *that* which shall befall you in the last days. 49:2 Gather yourselves together, and hear, ye sons of Jacob; and hearken unto Israel your father. 49:3 Reuben, thou *art* my firstborn, my might, and the beginning of my strength, the excellency of dignity, and the excellency of power: 49:4 Unstable as water, thou shalt not excel; because thou wentest up to thy father's bed; then defiledst thou *it:* he went up to my couch. 49:5 Simeon and Levi *are* brethren; instruments of cruelty *are in* their habitations. 49:6 O my soul, come not thou into their secret; unto their assembly, mine honour, be not thou united: for in their anger they slew a man, and in their selfwill they digged down a wall. 49:7 Cursed *be* their anger, for *it was* fierce; and their wrath, for it was cruel: I will divide them in Jacob, and scatter them in Israel.

## యూదాతో

8 యూదా, నీ సహోదరులు నిన్ను స్తుతించెదరు నీ చెయ్యి నీ శత్రువుల మెడమీద ఉండును నీ తండ్రి కుమారులు నీ యెదుట సాగిలపడుదురు. 9యూదా కొదమసింహము నా కుమారుడా, నీవు పట్టినదాని తిని వచ్చితివి సింహమువలెను గర్జించు ఆడు సింహము వలెను అతడు కాళ్లు ముడుచుకొని పండుకొనెను అతని లేపువాడెవడు? 10 షిలోహు వచ్చువరకు యూదా యొద్దనుండి దండము తొలగదు అతని కాళ్లమధ్య నుండి రాజదండము తొలగదు ప్రజలు అతనికి విధేయులైయుందురు 11ద్రాక్షావల్లికితనగాడిదను ఉత్తమ ద్రాక్షావల్లికి తన గాడిదపిల్లను కట్టిద్రాక్షారసములోతనబట్టలనుద్రాక్షల రక్తములో తన వస్త్రమును ఉదుకును. 12 అతనికన్నులు ద్రాక్షారసముచేత ఎఱ్ఱగానుఅతని పళ్లు పాలచేత తెల్లగాను ఉండును

***Judah*.** 49:8 Judah, thou *art he* whom thy brethren shall praise: thy hand *shall be* in the neck of thine enemies; thy father's children shall bow down before thee. 49:9 Judah *is* a lion's whelp: from the prey, my son, thou art gone up: he stooped down, he couched as a lion, and as an old lion; who shall rouse him up? 49:10 The sceptre shall not depart from Judah, nor a lawgiver from between his feet, until Shiloh come; and unto him *shall* the gathering of the people *be.* 49:11 Binding his foal unto the vine, and his ass's colt unto the choice vine; he washed his garments in wine, and his clothes in the blood of grapes: 49:12 His eyes *shall be* red with wine, and his teeth white with milk.

## జెబూలూను ఇశ్శాఖారు దానులతో

13 జెబూలూను సముద్రపు రేవున నివసించును అతడు ఓడలకు రేవుగా ఉండును అతని పొలిమేర సీదోనువరకు నుండును 14ఇశ్శాఖారు రెండు దొడ్ల మధ్యను పండుకొనియున్న బలమైన గార్దభము 15అ తడు విశ్రాంతి మంచిదగుటయు ఆ భూమి రమ్యమైన దగుటయు చూచెను గనుక అతడు మోయుటకు భుజము వంచుకొని వెట్టిచేయు దాసుడగును 16 దాను ఇశ్రాయేలు గోత్రికులవలె తన ప్రజలకు న్యాయము తీర్చును. 17దాను త్రోవలో సర్పముగాను దారిలో కట్లపాముగాను ఉండును అది గుఱ్ఱపు మడిమెలు కరచును అందువలన ఎక్కువాడు వెనుకకు పడును 18యెహోవా, నీ రక్షణకొరకు కనిపెట్టియున్నాను

***Zebulun, Issachar, Dan*.** 49:13 Zebulun shall dwell at the haven of the sea; and he *shall be* for an haven of ships; and his border *shall be* unto Zidon. 49:14 Issachar *is* a strong ass couching down between two burdens: 49:15 And he saw that rest *was*

good, and the land that *it was* pleasant; and bowed his shoulder to bear, and became a servant unto tribute. 49:16 Dan shall judge his people, as one of the tribes of Israel. 49:17 Dan shall be a serpent by the way, an adder in the path, that biteth the horse heels, so that his rider shall fall backward. 49:18 I have waited for thy salvation, O LORD.

## గాదు ఆషేరు నఫ్తాలిలతో

19 బంటుల గుంపు గాదును కొట్టును అతడు మడిమెను కొట్టును 20ఆషేరునొద్ద శ్రేష్ఠమైన ఆహారము కలదు రాజులకు
తగిన మధుర పదార్థములను అతడిచ్చును. 21నఫ్తాలి విడువబడిన లేడి అతడు ఇంపైనమాటలు పలుకును

***Gad, Asher, Naphtali.*** 49:19 Gad, a troop shall overcome him: but he shall overcome at the last. 49:20 Out of Asher his bread *shall be* fat, and he shall yield royal dainties. 49:21 Naphtali *is* a hind let loose: he giveth goodly words.

## యోసేపు బెన్యామీనులతో

22 యోసేపు ఫలించెడి కొమ్మ ఊట యొద్ద ఫలించెడి కొమ్మ దాని రెమ్మలు గోడమీదికి ఎక్కి వ్యాపించును 23 విలుకాండ్రు
అతని వేదించిరివారు బాణములు వేసి అతని హింసించిరి. 24 యాకోబు కొలుచు పరాక్రమశాలియైనవాని హస్తబలమువలన అతని
విల్లు బలమైనదగును ఇశ్రాయేలునకు బండయు మేపెడివాడును ఆయనే నీకు సహాయము చేయు నీ తండ్రి దేవునివలనను పైనుండి
మింటి దీవెనలతోను25క్రింద దాగియున్న అగాధజలముల దీవెనలతోను స్తనముల దీవెనలతోను గర్భముల దీవెనలతోనునిన్ను దీవించు
సర్వశక్తుని దీవెనవలననుఅతని బాహుబలము దిట్టపరచబడును 26నీ తండ్రి దీవెనలు నా పూర్వికుల దీవెనలపైని చిరకాల పర్వతముల
కంటె హెచ్చుగ ప్రబలమగును అవి యోసేపు తలమీదను తన సహోదరులనుండి వేరుపరచబడిన వాని నడినెత్తిమీదను ఉండును.
27 బెన్యామీను చీల్చునట్టి తోడేలు అతడు ఉదయమందు ఎరను తినిఅస్తమయమందు దోపుడుసొమ్ము పంచుకొనును.

***Joseph and Benjamin.*** 49:22 Joseph *is* a fruitful bough, *even* a fruitful bough by a well; *whose* branches run over the wall: 49:23 The archers have sorely grieved him, and shot *at him,* and hated him: 49:24 But his bow abode in strength, and the arms of his hands were made strong by the hands of the mighty *God* of Jacob; (from thence *is* the shepherd, the stone of Israel:) 49:25 *Even* by the God of thy father, who shall help thee; and by the Almighty, who shall bless thee with blessings of heaven above, blessings of the deep that lieth under, blessings of the breasts, and of the womb: 49:26 The blessings of thy father have prevailed above the blessings of my progenitors unto the utmost bound of the everlasting hills: they shall be on the head of Joseph, and on the crown of the head of him that was separate from his brethren. 49:27 Benjamin shall ravin *as* a wolf: in the morning he shall devour the prey, and at night he shall divide the spoil.

## యాకోబు మరణము

28 ఇవి అన్నియు ఇశ్రాయేలు పన్నెండు గోత్రములు. వారి తండ్రి వారిని దీవించుచు వారితో చెప్పినది యిదే. ఎవరి దీవెన చొప్పున
వారిని దీవించెను. 29 తరువాత అతడు వారి కాజ్ఞాపించుచు ఇట్లనెను–నేను నా స్వజనులయొద్దకు చేర్చబడుచున్నాను. 30హిత్తీయుడైన
ఎఫ్రోను భూమియందున్నగుహలో నా తండ్రులయొద్ద నన్ను పాతిపెట్టుడి. ఆ గుహ కనాను దేశమందలి మమ్రే యెదుటనున్న మక్పేలా
పొలములో ఉన్నది. అబ్రాహాము దానిని ఆ పొలమును హిత్తీయుడగు ఎఫ్రోనుయొద్ద శ్మశానభూమి కొరకు స్వాస్థ్యముగా కొనెను.
31 అక్కడనే వారు అబ్రాహామును అతనిభార్యయై శారాను పాతిపెట్టిరి; అక్కడనే ఇస్సాకును అతని భార్యయైన రిబ్కాను పాతిపెట్టిరి;
అక్కడనే నేను లేయాను పాతిపెట్టితిని. 32 ఆ పొలమును అందులోనున్న గుహయు హేతుకుమారుల యొద్ద కొనబడిన దనెను
33. యాకోబు తన కుమారుల కాజ్ఞాపించుట చాలించి మంచము మీద తన కాళ్లు ముడుచుకొని ప్రాణమువిడిచి తన స్వజనుల యొద్ద
చేర్చబడెను.

***Jacob's charge respecting his burial, His death.*** 49:28 All these *are* the twelve tribes of Israel: and this *is it* that their father spake unto them, and blessed them; every one according to his blessing he blessed them. 49:29 And he charged them, and said unto them, I am to be gathered unto my people: bury me with my fathers in the cave that *is* in the field of Ephron the Hittite, 49:30 In the cave that *is* in the field of Machpelah, which *is* before Mamre, in the land of Canaan, which Abraham bought with the field of Ephron the Hittite for a possession of a buryingplace. 49:31 There they buried Abraham and Sarah his wife; there they buried Isaac and Rebekah his wife; and there I buried Leah. 49:32 The purchase of the field and of the cave that *is* therein *was* from the children of Heth. 49:33 And when Jacob had made an end of commanding his sons, he gathered up his feet into the bed, and yielded up the ghost, and was gathered unto his people.